గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 218

సంపుటము ౨ { విభవ సంవత్సర చైత్ర బ॥ ౧౩ బుధవారము (౧౮ ఏప్రిల్ ౧౯౨౮) { సంచిక ౯౨

జటప్రోలు రాజాగారు

[ఒక అభిమాని]

ఏప్రెలు ౧౫ వ తేది ఆదివారము ప్రాతఃకాల ౫ గంటలకు బేగంపేట శ్రీ జటప్రోలు రాజాగారు మరణించిరి. వీరి శరీరమును మోటారులో జటప్రోలునకు తీసుకొని పోయినారు. ఈసందర్భమున వీరిచరిత్రము సంక్షిప్తముగా వ్రాయుదును.

వీరి పూర్వులైన రాజా జగన్నాథరావుగారు తమకు పుత్రసంతానము లేనందున వేంకటగిరి సంస్థాన ప్రభువులగు కుమార యాచమనాయనిగారి నాల్గవపుత్రులగు వరదకృష్ణమాచేంద్రులవారిని క్రీ.శ. ౧౮౭౫ లో దత్తత తీసికొని యీ దత్తపుత్రుని నామమును శ్రీ వెంకట లక్ష్మారావు బహద్దరు అని మార్చిరి. వీరికి ౧౨౮౦ వ ఫసలీ ఖిల్లతు సర్కారునుండి లభించెను. క్రీ. ౧౮౭౭ లో వీరికి పట్టాభిషేకము జరిగెను. నిజాము మహబూబు అలీ ఖాను సాహెబు వీరికి క్రీ. శ. ౧౩౦౫ ఫసలీలో "రాజా బహదూరు" అను బిరుదమిచ్చిరి.

వీరికిద్దరు బిడ్డలున్నారు. వీరికి పుత్రసంతానము లేనందున ౨ సంవత్సరములక్రిందట బొబ్బిలివారి వంశీయుల నొకరిని దత్తుగా స్వీకరించిరి. ఈ దత్తకుమారుని వయస్సు సుమారు ౧౨ సంవత్సరముల బాలుడు.

కీర్తిశేషులయిన రాజాగారు ౫౦ సంవత్సరములనుండి తమ రాజ్యమును బహుశ్లాఘ్యపాత్రముగా పరిపాలనము చేయుచుండిరి. వీరిసంస్థానము ప్రజలేనాడును నేసంస్థానప్రజలకు సుఖపడలేదని చెప్పవచ్చును. వీరు నియమించిన యుద్యోగులుకూడ సత్పురుషులు. రాజు సమీపములందుండువారి మంచితనముచేత చెడ్డతనముచేత రాజులకు కీర్త్యపకీర్తులకు కారణమైయున్నది. జటప్రోలులో నున్న మహమ్మదలీగారు అత్యంతోత్తమ స్వభావులు.

రాజాగారు తమ సంస్థానములో నొక్క వైద్యశాలను, నొక పాఠశాలను, నిర్మించియున్నారు. రైతుల కష్టసుఖములను బాగుగా విచారించుకొనుచుండిరి. ఒకసారి యిద్దరు అన్నదమ్ములు తమయింటిని భాగించుకొనువిషయములో కలహించుకొనిరాగా రాజాగారు స్వయముగా వారి యింటికిపోయి "యిచ్చట గోడ పెట్టుడు. ఇంతవరకు నీవుండుము. మరి యింతవరకును ఇకముందు నీవుండుము" అని తీర్మానించిరి. మనరాజులలో నెందరిట్లు తమ రైతుల యిండ్లలో కాలు బెట్టియుండిరి?

ఈ రాజాగారు తమ సంస్థానములోని ప్రజలకందరకును తమ తమ యిండ్లకు, సేద్యమునకు, కావలసినంత కర్ర సామానులు ఉచితముగా నిచ్చుచుండిరి. ఇట్టి వారిలో ననేక శ్రేష్ఠమగు గుణములుండెను.

కీ॥ శే॥ రాజాగారు హైదరాబాదులోని రెడ్డి హాస్టలునకు ౫ వేల రూపాయలు నిచ్చియుండిరి. ఇది వీరి విద్యాభిమానమునకొక నిదర్శనము.

ఈ జటప్రోలు సంస్థానమొక ప్రాచీన సంస్థానము. [illegible] బేతిరెడ్డి [బేతాళనాయుడు] చెవ్విరెడ్డి వంశీయులు. వెలమకుల భూషణులు. వీరి పూర్వులు కవులును కవిపోషకులునై యుండిరి. వీరి పూర్వులైన మాధవరాయలు "చంద్రికాపరిణయము" అను శ్లేష ప్రబంధమును రచించియుండిరి. ప్రసిద్ధుడైన ఏనుగు లక్ష్మణకవి వీరి పూర్వులైన మల్లభూపాలునకు తన తెనుగు భర్తృహరిని అంకితమిచ్చెను. ఈ గ్రంథములను, నింకను నిట్టి యితర గ్రంథములను రాజాగారు ముద్రింపించి యుచితముగా పండితుల కిచ్చుచుండిరి.

వీరు (షికారు) వేటలో ప్రసిద్ధులు. కత్తులను మూలవైచి ఇంగ్లాండు దేశపు శస్త్రముల లెలగా బట్టుకొని తిరుగు దొరలవలె గాక యీ దొర ఖడ్గముతోడను, తుపాకీతోడను భయంకర మృగములను వేటాడువారు. సుమారు ౧౫౦ పెద్దపులులను వీరు చంపియుండిరి. ఇంక ఎలుగులు చిరుతపులుల లెక్కయెవ్వరును చేయలేరు.

ఇట్టి మహనీయ గుణముల నెలవగు నీ రాజా అస్తమించుటచాల విచారకరము. పరమేశ్వరుడు వీరి యాత్మకు శాంతి నిచ్చుగాక.

పత్రికా స్వీకారము

గృహలక్ష్మి మాసపత్రిక

సంపాదకులు—డాక్టరు కె. ఎన్. కేసరిగారు
లోధ్రా ముద్రాలయము ఎగ్మూరు మద్రాసు.
సాలీ చందా ౪ రూపాయలు

మార్చి నెల యొక్కయు, ఏప్రెలు నెల యొక్కయు గృహలక్ష్మి పత్రికలు స్వీకరించినారము. ప్రతి సంచికయు సుమారు ౬౦ పుటలలో పెద్దసైజు (క్రౌను) ముద్రింపబడినది. కాగితము మంచిది, చిత్ర పటములు, రంగులపటములు, అనేక గీతములుగా నున్నవి. ఈ పత్రికలో స్త్రీలకు సంబంధించిన విషయములు చర్చింపబడినవి. స్త్రీల విద్య, స్త్రీ పునర్వివాహము స్త్రీ స్వేచ్ఛ స్త్రీ ప్రాతినిధ్యము అని యిచ్చట జూచినను ప్రశస్త్యములు వెడలుచున్న కాలమున నీ పత్రిక వెడలుట సమంజసము. ఈ పత్రికలో వీరమాతల కథలు, దేశదేశ స్త్రీల యుదంతములు నున్నగు విష

యములు చర్చింపబడినవి. టర్కీ-వంటి దేశములోకూడా తెటోలున పర్దానుండి బయటికి వచ్చెను. ఆఫ్ఘనిస్థాన మువంటి దేశముకూడ భిన్నాభిప్రాయములుండు నున్నవని పాలయ్యెను. కాని హిందూస్థానము నర్వ విధముల జాగు చేయుచున్నదని వారిచే నిందించబడుచున్నది. మన స్త్రీలకు ముఖ్యముగా గావలసినది, ఆరోగ్య విషయములు, శిశుపోషణ విధానము, సూతిక ప్రసవ సౌకర్యములు, మూఢాచార మూఢ విశ్వాస ధ్వంసములు. వారి సహచితముగ విద్య యున్నగువని. మన మారకే స్త్రీ విద్య, స్వేచ్ఛ, యన్నను మాటలుచ్చరించుచుంటిని పని జరుగదు. ఈ పత్రిక యిట్టి విషయములన్నింటిని చర్చించి స్త్రీ లోకమును వృద్ధి నందించుటలో పాల్గొనునని నమ్ముచున్నాము.

ముస్లిమ స్త్రీ:—

హైదరాబాదులో ఉర్దూ వాఙ్మయ మాస పత్రిక. సంపుటము ౧ సంచిక ౧ మా కార్యాలయమునకు వచ్చినది. ఇందు డాక్టర్ జాన్ గిల్ క్రైస్ట్ యొక్క జీవిత చరిత్ర, ఎనిమిదవ శతాబ్దపు ఉర్దూ పద్య గద్య రచనలున్నను ఉత్తమ వ్యాసములు గలవు. మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ సర్వరీగారు ఈ పత్రికకు ముఖ్య సంపాదకులు.

సం॥ చందా ౪ రూపాయలు.

సూర్యాపేట సభలు

ఆహ్వానలేఖ

విభవనామ సం॥ జ్యేష్ఠము ౧౧, ౧౨, ౧౩ (౨౫, ౨౬, ౨౭ తేదీ ౧౩౩౭ ఫ. ౩౦, ౩౧ మేయి ౧ జూన్ ౧౯౨౮) బుధ, గురు, శుక్ర వారములలో (౧) కేంద్రసంఘ చతుర్థ సమావేశము (౨) ద్వితీయ గ్రంథాలయ మహాసభ (౩) వర్తకసంఘ వార్షికోత్సవము (౪) స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవము (౫) భజనసమాజ వార్షికోత్సవము (౬) వైశ్యసభ (౭) స్త్రీలసభయును, సహకారోద్యమము, వ్యవసాయము, పశుచికిత్సలనుగూర్చి ఉపన్యాసములును జరుగును.

దేశాభిమానులందరును దయచేసి సభలను జయప్రదము చేయ ప్రార్థన.

హైదరాబాదునుండియు, భోనగిరినుండియు, నల్లగొండ మీదుగను, ఖమ్మంమెట్టునుండి నాటికొను సూర్యాపేటకు మోటారు సర్వీసులు గలవు. భోనగిరి హైదరాబాదు మోటారులలో వచ్చువారు నార్కెటిపల్లిలో దిగి సూర్యాపేట మోటారులలో రావలెను. భోజనాది సౌకర్యములు చేయబడును. ఏయే రైలులో యేమార్గమున, ఎందరు వచ్చునది ముందుగా తెలుప ప్రార్థన.

ఆహ్వానసంఘ కార్యస్థానము సూర్యాపేట	శ్రీ. బి. రామకృష్ణారావు బి. ఏ. ఎల్. ఎల్. బి. ఆహ్వానసంఘాధ్యక్షుడు
	శ్రీ. దా. వెంకటేశ్వరరావు బి. ఏ. ఆహ్వానసంఘ కార్యదర్శి

నా. గౌరీశంకరవర్మ అండుకో.

మావద్ద రెడ్డికుల నిర్ణయ చంద్రికయు, వావిళ్ల వారి సంస్కృతాంధ్ర, గ్రంథములును ఇంగ్లీషు ఉర్దూ స్కూలు పుస్తకములును, అమ్మబడును.

ఈ క్రింది వాటికి ఏజంట్లుగా నున్నాము, ఆంధ్ర దిన పత్రిక, మద్రాసు సం॥ చందా. 28-8-0 ,, అర్ధ సం॥ చందా. 14-4-0, నెల చందా. 2-9-0. ఆంధ్ర వారపత్రిక సంవత్సరము చందా. 4-12-0. భారతి సచిత్రమాస పత్రిక, సం॥ చందా. 7-2-0. కృష్ణాపత్రిక, సం॥ చందా. 4-12-0. త్రిలిఙ్గ పత్రిక, సం॥ చందా. 2-8-0. ఆరోగ్య ప్రకాశిక, సం॥ చందా, రు 2-0-0, ఏలగిరి పత్రిక చందా. 1-8-0. వీ. పి. ఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్ర బుక్కు డిపో,

2-6-6, రెసిడెన్సీ పెద్దగడియారం చౌరస్తా దగ్గర

హైదరాబాదు దక్కన్.

వివిధ విషయములు

పాపన్నపేట దొర మరణము

మెదకు జిల్లా క్రిందనుండు పాపన్నపేట సంస్థానపు రాజాగారగు రాజా ప్రతాప రెడ్డిగారు తీర్థయాత్రల నుండి తిరిగి వచ్చిన తరువాత రెండు దినములు జ్వరము వచ్చి గతించిరి. వీరు చనిపోవునప్పటికి ౨౫ సంవత్సరముల వయస్సువారు. వీరికి పుత్రులు లేరు. వీరిని దత్తు తీసికొనిన తల్లియు, వీరి భార్యయు, సంస్థానము వారసులుగా మిగిలి యున్నారు. ఈ సంస్థానము కోర్టు ఆఫ్ వార్డ్సువారి యధీనములో నున్నది. ఈ సంస్థానము నిజాము రాష్ట్రములోని సంస్థానములన్నిటిలో నతి ప్రాచీనమైనది. సుమారు ౫౦౦ సంవత్సరముల క్రిందటిది. ఈ సంస్థానమువారే ప్రసిద్ధ వీరులైన రాజా సదాశివ రెడ్డిగారు. ఈ సంస్థానమువారే ప్రసిద్ధ వీరమాతయైన రాణీ శంకరాంబ. ఈయమ పూర్వము నిజాముల సహాయార్థమై మహారాష్ట్రులతో యుద్ధము చేసి జయమందినది. పూర్వమీ వంశమువారు మెదకు జిల్లానంతయు రాజ్యము చేసిరి. కాని కాల పరిస్థితులనుబట్టి రాజ్యము నంతయును గోలుపోయి తుదకీ చిన్న సంస్థానమును నిలుపుకొనిరి. ఇప్పుడు మరల ఈ సంస్థానమునకు నాథుడెవ్వడు? కీర్తిశేషులైన రాజాగారి భార్య దత్తపుత్రుని తీసికొనిన ప్రభుత్వమువారు మంజూరీయిచ్చి యీ యతి పురాతనమైనట్టి విశ్వాసపాత్రమైనట్టియు నామరీతి హిందూ సంస్థానమును నిలబెట్టుదురని విశ్వసించుచున్నాము.

రాయలు కమీషను

రాయలు కమీషను సందర్భమున భారతీయులకు గల్గిన కోపమును త్వరలో సామ్రాజ్య రాజధానియందే ప్రదర్శింపజేతురట. డాక్టరు బిసెంటుగారు ఇంగ్లాండు అమెరికాలకు రామందుటచే దాని [illegible] గాని ఇండియాలో నిజమగు పరిస్థితులను బ్రిటిషు ప్రజలకు దెలుప నిశ్చయించుకొనిరి. జూను నెల భాగమున డాక్టరు బిసెంటుగారు అందరు చేరుట [illegible] బలముతో గూడుకొన్న సామ్రాజ్యమా యను విషయమై లండను క్వీన్సు హాలులో అమె కొన్ని తేదీలయందు ఉపన్యసించుటకు తప్పకడే ఏర్పాటు జరిగెనని శ్రీ పెన్ అండర్ విలేఖరి [illegible] చున్నాడు.

రాకపోకలు

౨౨-౮-౩౭ వ తేదిన ఖాజీపేట ఖాజీ సా॥ గారు భువనగిరి షరీఫు వెడలుచు సాయంత్రము నిచ్చట విడిసిరి. మరునాడు భోజనానంతరము గమ్యస్థానము వెడలిరి. ఇచ్చటి ముసల్మానుల [illegible] మైన ప్రార్థనలు మున్నగునవి ఎవరికి రావని తెలిసికొని వారందరికీ హితబోధగావించుటకై ఇచ్చటి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెప్పిరి.

కాలస్థితి — నీటివసతి

ఎండలు అతి తీక్ష్ణముగా నున్నవి. ౭-౮-౩౭ వ తేదిన [illegible] వర్షము కురిసినది. ఎండలెక్కువ మంచినీటి కొలనులు ఎండినవి. ఎండకాలమునందు ఇచ్చట మంచినీటికి చాల ఇబ్బంది జరుగును. ఇచ్చటి గిర్దావరు గారు బావులను త్రవ్వించి జనులకు మహోపకారము గావించిరి. శాశ్వతముగా మంచినీటి సదుపాయము లొనరించి దొరతనము వారిని ప్రార్థించినచో బాగుండును.

లాలా లజపతి రాయిగారు

శ్రీ లాలా లజపతి రాయిగారు ౧-౪ ఏప్రిలు సాయంత్రము మద్రాసులో బహిరంగ సభయందు వేలకొలది సభ్యుల యెదుట స్వరాజ్యావశ్యకతను గూర్చియు, స్వాతంత్ర్య సమరమును గురించి అస్పృశ్యతా నివారణ, హిందీ భాషావశ్యకతను గూర్చి యుపన్యసించిరి. శ్రీ యస్. సత్యమూర్తిగారు సభాధ్యక్షత వహించిరి.

ఆది ద్రావిడ మహాజన సభవారు లాలాజీగారికి సన్మాన పత్రమొసగుచు లాలాజీ నిమ్నజాత్యుద్ధరణకై గావించుచున్న మహోపకృతిని శ్లాఘించిరి. ఆది ద్రావిడులు కాంగ్రెసుతో బాటు దేశసేవ [illegible] ననిరి. పచ్చయప్ప కాలేజి యువజన పక్షము, హిందీ ప్రేమ మండలివారును సన్మాన పత్రములు సమర్పించిరి.

హిందూ మతమునందు స్త్రీల యాధిక్యత

చన్నపురి భారత మహిళా సంఘపు యాజమాన్యమున ౧౫ వ తేదీని గోఖలే భవనమునందు జరిగిన సభలో శ్రీ లాలా లజపతిరాయిగారు స్త్రీవిద్య, వివాహ వయోనిర్ణయము హిందూ సంఘమునందు స్త్రీలకుగల ప్రధాన స్థానములను గూర్చియు, ప్రస్తుత కాలమునందు ప్రత్యక్షమగుచున్న సమస్యలను గూర్చి మహోపన్యాసమును గావించిరి. శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మిగారు సభాధ్యక్షత వహించిరి.

నాభా మహారాజు ప్రవాసము

[illegible] నాభా మహారాజుని ప్రవాసమును గూర్చి కౌన్సిలు సభలో చర్చింపగవలదు. ఈ ప్రశ్నల నడిగెదరు. [illegible] క్రిందనే నాభా మహారాజును అరెస్టు జేసిరా? చేసినచో ఢిల్లీ వారి సభలో ఆవిషయమై చర్చించుట కేల నిరాకరించిరి? అరెస్టు చేసినది ఇండియా ప్రభుత్వమువారిదే అయినప్పుడు ఏల నిరాకరించిరి? సార్వభౌముని యధికారము నంగీకరించిన సంస్థానాధీశ్వరులకు గాని మరితర సంస్థానాధీశ్వరులకు గాని అరెస్టు చేయవచ్చునా? నాభా మహారాజు [illegible] గాని ప్రివీకౌన్సిలులో గాని అతని విడిచిపెట్టవలెనని కోరుటకు అధికారము గలదా? అతడట్లు అర్జీ పెట్టుకొనుటకు వీలున్నదా? నాభా మహారాజుపై చర్యను దీసికొన దలచినయెడల [illegible] ప్రభువ వదలగదా? [illegible] స్వాతంత్ర్యము నపహరించి ఎట్టి చర్యను దీసికొనవలెనని ప్రభుత్వమువారు ఉద్దేశించిరని యడిగెదరు. ఏ కారణముల చేత నాభా మహారాజుని భార్యాపుత్రాదులను [illegible] విడదీయుటకు సమర్థించెదరు? నాభా మహారాజు అరెస్టు అయిన మహారాణిచే ఏమైన కాగితములపై సంతకము చేయించుటకు అమెను ఎప్పుడైన [illegible] బలవంతపెట్టుట గాని, నట్టిది చేయవలెనని చెప్పుటగాని ప్రభుత్వమువారికి తెలిసి జరిగెనా?

బొంబాయి ప్రభుత్వము
మద్యపాన నిషేధము

బొంబాయి ప్రభుత్వమువారిదివరకు మద్యపాన నిషేధము ఉద్దేశ్యముగా నంగీకరించిరి. కాని వీరు దానిని ఆచరణలో పెట్టుటకు కష్టమనియు, దాని వలన [illegible] కోట్ల ధననష్టము కలుగుననియు, మద్యపాన నిషేధము కొరకు [illegible] తక్కిన శాఖలు కృశించుననియు, కావున ప్రస్తుతపు రేటు పద్ధతినే [illegible] క్రమముగా మద్యసేవ [illegible] పరిమాణము తగ్గించుటయే ప్రభుత్వమువారి యభిప్రాయమని ప్రకటించిరి.

టి. ఎల్. వాస్వానిగారు

[illegible] రాబోవు మాసమునందు జరుగు యువజన మహాసభకు భారతీయ యువక సంఘము తరఫున సాధు టి. ఎల్. వాస్వానిగారు ఎన్నుకొనబడిరి.

హరిశ్చంద్ర విష్ణుదాసుగారి
స్థానమునకు క్రొత్త సభ్యుడు

అసెంబ్లీ సభలోని సభ్యులైన హరిశ్చంద్ర విష్ణుదాసుగారి మరణమువల్ల ఖాళీయైన స్థానమునకు లాలుచంద నావల్రాయిగారు ఎన్నుకొనబడిరి.

స్వదేశ సంస్థానములు నిరంకుశ పరిపాలనము
వాక్స్వాతంత్ర్య నిరోధము

అఖిలభారత సంస్థాన ప్రజల మహాసభయొక్క కార్యదర్శియగు శ్రీ టి. మేనాయముగారిట్లు ప్రకటించుచున్నారు ——

అఖిలభారత సంస్థాన ప్రజలకు మహాసభయందు, అనేక సంస్థానములందలి యితర రాజకీయ సంఘములును, బ్రిటిషు యిండియా ప్రజలకొసగబడిన వాక్స్వాతంత్ర్యము సంస్థాన ప్రజలకు గూడ నొసగబడవలెనని గోరుచున్నవి. కాని, యిప్పుడు కొన్ని సంస్థానములలో శాసన సభలయందు ప్రజా ప్రతినిధులకు తమ ధర్మముల నిర్వహించుటకు తగినంత వాక్స్వాతంత్ర్యముగూడ నొసగబడకున్నది. శాసన సభలో నొసగబడిన యుపన్యాసములకు నేరారోపణము నుండి సంరక్షణ మొసగగూడదను [illegible] ప్రభుత్వము వారొసగిన సమాధానము చాల యసంతృప్తికరముగానున్నది. సంస్థానముయొక్క పాలనముతో ప్రజలకు గలుగుచున్న యుద్దేశము [illegible] బ్రిటిషు యిండియాలోని శాసన సభాసభ్యులకును యిట్టి శాసనసభా నిబంధనలను [illegible] యున్నను గూడ బ్రిటిషు యిండియాలో వలెనే యిచ్చటి శాసన సభలలో నొసగబడిన యుపన్యాసములకు నేరారోపణమునుండి సంరక్షణ మొసగుటకుగా నొక చట్టమును ప్రవేశపెట్టుటకు కోరినను [illegible] నిరాకరించుటచే స్వదేశ సంస్థానములలో నున్న నిరంకుశ పరిపాలనా విధానము స్పష్టమగుచున్నది. సంస్థాన ప్రజలకు [illegible] పరిపాలన విధానమును [illegible] సమయమున [illegible] వారి న్యాయమగు వాక్కులను [illegible] సంస్థానముల పరిపాలనమును బ్రిటిషు యిండియా పరిపాలనముతో సమానముగా [illegible] సంస్థానములలో [illegible] స్వపరిపాలనము నెలకొల్పవలెనని [illegible] సంస్థానాధీశులకు సలహానిచ్చుటకు [illegible]. ఈ విషయము బట్లరు కమిటీ విచారణ క్రిందకు రాకముందే [illegible] గారే యీ కార్యము త్వరలో నెరవేర్చగలరని సంస్థాన ప్రజ లెల్లరు నమ్ముచున్నారు.

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర చైత్ర బ॥ ౧౩

బుధవారము

టర్కీ దేశము-మతము

రాజకీయములనుండి మతమును విడదీసి, దేశాభివృద్ధికి కారణభూతమగు సూత్రము లింకొక దానిని తుర్కీస్థాన మవలంబించినది. ఈమార్పు ఆధునిక తుర్కీస్థాన తత్త్వమున కనుగుణ్యముగనే యున్నది. టర్కీ రాజ్యోద్ధారకుడగు కెమాలుపాష ప్రజాస్వామ్య పరిపాలక విధానమును స్థాపించి, యుక్తవయస్కులగు స్త్రీ పురుషులకు వోటు స్వాతంత్ర్యముల నొసగి ప్రజలకు రాజకీయ స్వాతంత్ర్యము (Political liberty) నొసగెను. పరదా పద్ధతిని కూలద్రోసి, బహుభార్యా విధానమును నిరసించి, స్త్రీల స్వాతంత్ర్యమునకు ప్రోత్సాహమొసగి, సాంఘిక స్వాతంత్ర్యమునకు దారితీసెను. నేడు రాజకీయములనుండి మతమును విడదీసి మతస్వాతంత్ర్యము నొసగెను. ఈ మార్పుల సంస్కరణము వలన, తురుష్క ప్రభుత్వము క్రింద నున్న గ్రీకులు, ఆర్మీనియనులు, మున్నగు క్రైస్తవ జాతులలో జాతీయాభిమానము ప్రబలి, టర్కీ దేశము ఇంకను ఉచ్ఛదశకు చేరుకొనగలదు.

ఆదినుండియు, మహమ్మదీయ రాజ్యము లన్నిటిలో మతమును రాజకీయములకు కలిపియే యుండెను. రాజ్య పరిపాలకుడే మతాధికారి కూడ నైయుండెను. మహమ్మదు ప్రవక్త కాలముననే స్థాపింపబడిన ఖిలాఫతు సంస్థలో నీ పద్ధతి ప్రారంభమయ్యెను. నాటినుండియు, ప్రతి సుల్తాను ఈ పద్ధతియే నవలంబించుచు వచ్చెను. ప్రప్రథమమున, ఈ పద్ధతి మహమ్మదీయ సామ్రాజ్యాభివృద్ధికి, ఇస్లాము మత వ్యాప్తికిని దోహదమొసగినను, తుట్టతుదకు మహమ్మదీయ సామ్రాజ్య వినాశమునకును, మహమ్మదీయ మతము మలినపడుటకును కారణభూతమయినది. భిన్న మతములు, భిన్న జాతులు గల రాష్ట్రములపై యధికారము చలాయించుచు, పరిపూర్ణ మత స్వాతంత్ర్యమును యన్ని మతములకు సమానాదర గౌరవములను నొసగుటకు బదులు, ఒక్క ఇస్లాము మతమునే రాజ్యమతము (State raligion) గ నేర్పరచి పక్షపాతముగ ప్రవర్తించుటచే, పాలిత జాతులలో అసంతుష్టి, మతోద్రేకము ప్రబలి, ప్రభువుల బలహీనత బట్టి, అదనుగని పెట్టి, ప్రజలు తిరుగబడి మహమ్మదీయ సామ్రాజ్యమును వినాశ మొందించిరి. మహమ్మదీయులు స్పెయిను, ఇటలీనుండి తరుమబడుటకును, ఇండియాలో ఔరంగజేబు మహా సామ్రాజ్యము కూలుటకును మతపక్షపాతమే కారణము. ఇట్లు మతము మూలమున రాజ్యములు మాసిపోయినవి.

రాజకీయములు మూలమున ఇస్లాము మతమునకు కొంతకీడు మూడినది. రాజ్య తృష్ణా వేశులగు సుల్తానులు, పర రాజ్యముల నాక్రమించుటకై బయలుదేరి, స్వజాతీయుల సానుభూతి బడయుటకును, మూర్ఖులగు స్వసైనికులకు రణోత్సాహము కలిగించుటకును కాఫరుజాతుల రాజ్యముల జయించుట ఇస్లాము మతావలంబకుల విధి యనియు, కాఫరులను ఇస్లాము మత స్వీకరణముకై నిర్బంధించుట, హింసించుట, చంపుట తమ విధ్యుక్త ధర్మమనియు బోధించి, విశుద్ధమగు తమ స్వార్థములకై స్వచ్ఛమగు మహమ్మదు మతమును రాజకీయ రొంపిలోనికి ఈడ్చిరి. రాజకీయములకును మతమునకును ఇట్లు సన్నిహిత సంబంధమేర్పడుటచే, ఇస్లాము మతము అసహన స్వభావము గలదనియు, తన్మతావలంబకులు దురావేశపూరితు లనియు (Fanatics) విశాల స్వభావము వారిలో శూన్యమనియు మున్నగు దురభిప్రాయములు ప్రబలినవి.

ఇంతియేకాదు. మతప్రాముఖ్యమగు రాజకీయ విధానము [Theocracy] రాజ్యాంగముగనున్న చరిత్రలో ప్రాథమిక ప్రతిష్ఠాపన మాత్రమే. రాజకీయ విజ్ఞానము ప్రజలలో ప్రాకని దినములనాటిది దీని ప్రాశస్త్యము. ఆదినములలో నీ ప్రతిష్ఠాపన యెంతయో లాభకారిగ పనిచేసెను. వివిధ తెగలుగ విభజింపబడిన ప్రజలను క్రోడీకరించి యొక జాతిగ నిర్మించెను. వారి శౌర్య ధైర్యాదులకును, విజ్ఞాన వికాసములకును దోహదపడెను.

కాని ప్రజలలో సభ్యత పెరుగుకొలది సాంఘిక, మత, రాజకీయ స్వాతంత్ర్యకాంక్ష ప్రబలుకొలది ఆపరిస్థితుల కనుగుణ్యముగ రాజకీయ ప్రతిష్ఠాపనలో సంస్కారములు జరుగవలసి యున్నది. ఇట్టి పరిణామమువలననే ప్రపంచమందలి వివిధ దేశములలో ప్రభుపరిపాలనము (Monarchy) ఉన్నత వంశీయుల ఏలుబడి [Aristocracy] ప్రజా పరిపాలనము (Domocracy) దేశకాల పరిస్థితుల ననుసరించి ప్రబలుచు వచ్చినవి. కాని టర్కీ దేశము ఆధునిక కాలములో కూడ వేయిసంవత్సరముల నాటి విధానమును బట్టుకొని ప్రాకులాడుచుండెను. దీనిమూలమున ఆ దేశ ప్రభుపరిపాలన దుష్టభూయిష్ఠమయ్యెను. ఆజాతి నిర్వీర్యమయ్యెను. ఆజాతిపేరు ప్రతిష్ఠ లుడిగిపోయెను. టర్కీయనిన యూరోపు రాజ్యములకు నవ్వులాటయైపోయెను. టర్కీ సుల్తాను "యూరపు ఖండపు రోగి" యని హేళన చేయబడుచుండెను. టర్కీ స్త్రీలను బంగారు పంజరములలోని పక్షులని నిరసించుచుండిరి. టర్కీ పురుషులను జ్ఞానశూన్యులగు మత మూర్ఖులని దూలనాడుచుండిరి. కాని తన యసమాన శేముషీ విశేషము వలనను, కార్యధురీణత వలనను, రణకౌశలము వలనను, గతమహా సంగ్రామమున నాశనము గానున్న టర్కీ రాజ్యమును రక్షించి, క్రుళ్లిపోవుచున్న ప్రభుత్వమును కూలగొట్టి తేజోవంతమగు నూతన రాజ్యాంగ విధానము నేర్పరచి, సంఘమున విజ్ఞానము వెదజల్లి, రాజకీయ సాంఘిక స్వాతంత్ర్య మొసగి జాతిని పవిత్రవంతముగ చేసెను. నేడు టర్కీస్థానము యూరపులోని ఇతర రాజ్యములతోడి సరిసమాన ప్రతిపత్తి గలిగి వెలుగుచున్నది.

ఇట్టియతి నూతన తుర్కీస్థాన విధాతాగ్రగణ్యుడగు కెమాలుపాషా స్వాతంత్ర్యము. కూడ నెట్టివింతయు లేదు. ఈ సంస్కారము జాతి నింకను ఉచ్ఛదశకు దెచ్చునని మేము నమ్ముచున్నాము.



మరాట్వాడీ వార్తలు

గంగాఖేడు పోలీసువారి దౌర్జన్యము

సాక్ష్యముచెప్పని వారి ముక్కులు కోయుదుమని బెదరించుట

కనోయితాలూకా మున్సిఫ్‌పై ఫిర్యాదులు

గంగాఖేడ్

పర్భణిజిల్లాలోని గంగాఖేడులో పోలీసు జవానులు ఒక సాతెవానిని కొన్ని మాసముల క్రిందట చావమోదియుండిరి. వాడు పర్భణి కోర్టులో దావా చేసియుండెను. అకేసు ఇప్పుడు విచారణలో నున్నది. పోలీసువారు ఈ సాతెవానిపక్షమున సాక్ష్యము ఇచ్చు వారిని ముక్కు కోయుదుమని బెదరించుచున్నారట!

మోటారు బాట

పర్భణినుండి గంగాఖేడువరకు మోటారు [illegible] రోడ్డు వేయబడినది. [illegible] ప్రయాణికులు సంచరించుచున్నారు.

దౌర్జన్యము

ఇట్టి ఒక మోటారుబాటు [illegible] యొక్క [illegible] బలవంతముగా వాని [illegible] మోటారు డ్రైవరు [illegible] పోలీసులో [illegible] మోటారు డ్రైవరును [illegible] చేయబడెను.

గ్రంథాలయము

ఈగ్రామములో ఉగాదినాడు శ్రీ జగదంబా [illegible] గ్రంథాలయమును [illegible] స్థాపించినారు. ఇప్పుడిప్పుడే వ్యాపారులకు [illegible] పుస్తకముల [illegible] ఇచ్చుట [illegible] చున్నారు.

కన్నోయి తాలూకా

ఈతాలూకాలోని వకీళ్లు కొందరు అచ్చటి మునసిఫ్ గారిపైన ఫిర్యాదు దరఖాస్తులు తీసికొని హైకోర్టు జడ్జి [illegible] గారి సన్నిధికి వచ్చియున్నారు.

జింతూరు

ఇచ్చటి యధికారులు [illegible] చిన్న విషయమునకైనను ప్రజలకు [illegible] దుఃఖములు [illegible] కలవారై యున్నారు. [illegible] అధికారులు [illegible] యీప్రదేశములందలి జనుల స్థితిగతుల నేల విచారించరో యని [illegible] వ్రాసియున్నారు.

ఉజ్జయినిలో హత్య

"[illegible]"

మూడువేల నూట యేబది హిందువులు

౩౦౦ [illegible] మోసగుట

ఉజ్జయినిలో [illegible] తుకార్యముపై వచ్చి హిందూ మహమ్మదీయుల మైత్రి [illegible] ఇచ్చట [illegible] మూడువేల నూట యేబది హిందువులు [illegible] మహమ్మదీయుల [illegible] హిందువులపై [illegible] పారమార్థము!

హరవిలాస శారదా గారి బాల్యవివాహచట్టము

సెలెక్టుకమిటీ రిపోర్టు

భారత శాసనసభలో ప్రవేశపెట్టబడిన యీచట్టమును బాల్యవివాహముల నిలుపుచేయుట [illegible] ప్రభుత్వమువారి [illegible] [illegible] వివాహము యొక్క [illegible] [illegible] యగుటయు [illegible]

చట్టము యొక్క [illegible] బాల్యవివాహములు శాసనము మూలమున నిలుపుచేయ [illegible] కమిటీ [illegible] మేము [illegible] ప్రజాభిప్రాయము [illegible] నిర్ణయించితిమి.

ప్రవేశపెట్టబడిన చట్టము [illegible] జైన, సిక్కు, బ్రాహ్మో, ఆర్యసమాజ, [illegible] అందరికి [illegible]

బాలుడు [illegible] బాలికలు [illegible] వివాహము [illegible] మేము నిర్ణయించితిమి.

[illegible] మేము [illegible] చేసితిమి —

1 [illegible] వివాహముకూడదు [illegible] 2 బాల్యవివాహముల [illegible] 3. బాల్యవివాహములకు ప్రోత్సాహము [illegible]

[illegible]

2 [illegible] శిక్షయు [illegible] ఎట్టి [illegible] బాల [illegible]

[illegible] 19—21 [illegible] 2000 [illegible] 21 [illegible] 1,000 [illegible] జరిమానా [illegible] విధించబడినది.

బాల్యవివాహపు [illegible] జిల్లా మేజిస్ట్రేటు [illegible] కోర్టులలో [illegible]

రులకును మాత్రమే యధికారముండవలెను. వివాహముగూర్చిగాని వివాహము జరిగిన యొక సంవత్సరములోగా ఫిర్యాదు చేయబడవలెను. కోర్టుఫిర్యాదును త్రోసివేసినచే దప్ప అన్ని కేసులయందును ముందుగా ప్రారంభవిచారణ సలుపవలెను, ఫిర్యాదుముందుగా పూచీకత్తు నొసగవలెను.

ఈచట్టము 1930 సం॥ ఏప్రిలు 1 వ తేదివరకు అమలులో పెట్టగూడదు. ఈలోపున చట్టముయొక్క నిబంధనలు యుద్దేశములు, అన్ని తరగతులవారికి సంఘములవారికిని విరివిగా ప్రకటింపబడవలెను.

ప్రవేశపెట్టబడిన చట్టము 5,2,1927 తేది ఫోర్ట్ సెంటుజార్జి గెజెటులో ప్రకటింపబడియున్నది. సదరుచట్టము మాచే యనేక మార్పులతో సవరింపబడియున్నందునను, మరల ప్రకటింపబడవలయు ననియు, ప్రస్తుత శాసన సభాసమావేశములో చట్టము నామోదింపకేయుట కట్టిచర్యలు దీసికోబడగూడదనియు, యీసమావేశమునకును రాబోవు సమావేశమునకును మధ్యకాలములో యీచట్టమును ఆంగ్ల భాషలోనె గాక అన్ని ముఖ్య మాతృభాషలలో గూడ సాధ్యమైనంత విరివిగా ప్రకటింపవలెననియు మేము గోరుచున్నాము.

ఇట్లు:—మహమ్మదు యాకూబు, జె. క్రియాను, హరివిలాసశారదా, లజపతిరాయి, రంగవిహారిలాలు, ఎం. ఆర్. జయకరు, ఎచ్. ఎ. జె. గిడ్నే, ఎం. ఎం. మాలవ్యా, హెచ్. ఏస్, గోర్, దల్లియు, ఎ. క్రాస్ గేన్. ఎస్. శ్రీనివాసయ్యంగారు, కె. వి. రాయ్, జె. సి. ఛాటర్జీ డి. చమ్మనులాలు, గంగానందసింహా.

[సెలెక్టుకమిటీ సభ్యులు]

దంతవైద్యులు

డాక్టరు బి. జి. బోగ్గాంకర్

నవీన పద్ధతులపై దంతములు కట్టబడును. పుచ్చిపోయిన పండ్లసందులలో బంగారము, వెండితో పూర్తి చేయబడును. యంత్రముచే పండ్లు పరిశుభ్రము చేయబడును. పుచ్చిపోయిన పండ్లు బాధలేకయే పెరికివేయ గలము. పండ్ల పట్టులు మరమ్మతు చేయబడును. ప్రతికార్యము నిపుణతతో జాగ్రతగ చేయబడును.

పయోరియా బాధ్యులకు (పండ్ల చిగుళ్లనుండి చీము కారుట) మావద్ద ప్రత్యేకౌషధ మొకటి కలదు.

కృత్రిమ దంతముల తృప్తిపఱచుటకు మావద్ద ఒక ప్రత్యేక దంతమార్గము గలదు.

శిశువులకు సంబంధించిన పండ్లబాధల నివారణకు మావద్దనుండి సలహాదీసు కొనుడు.

ఆబ్కారీస్ట్రీటు

బులిటెన్ ఆఫీసు

సికింద్రాబాదు.

స్థానికవృత్తాంతములు

యువరాజు పులిని వేటాడుట

నైజాము యువరాజుగారు నర్సంపేటలో ఒక పులిని వేటాడిరి. వీరివెంబడి సర్ అఫ్సరుల్ ముల్కు, కర్నల్ ఉస్మానియారుడౌలా ప్రిండర్ ఘాస్టు సాహెబ్, గాఫ్, నవాబు నాసిర్ నవాజుజౌలా, నవాబు అజహర్ జంగ్ గారుండిరి.

సరోజినిదేవి

ఇటీవల బొంబాయి కేగనున్న శ్రీమతి సరోజిని దేవిగారు, తమకుమార్తె శరీరమస్వస్థతగా నుండుటచే వెడలరని తెలియవచ్చును.

పారిశ్రామిక కర్మాగార పాఠశాల

ఉస్మానియా కేంద్ర పారిశ్రామిక కర్మాగార పాఠశాలయొక్క భవన నిర్మాణమును పూర్తిచేయుటకై ఒకటిన్నర లక్షరూపాయ లివ్వబడినవి.

మన్ గారు

జిల్లాలందు నీటివసతుల కల్పించు నేర్పాటు చేయుపనిపై ఇంజినీరుగా యుండుటకు బొంబాయినుండి డాక్టర్ మన్ గారు రానున్నారు.

ఆర్. బ్లైడ్ గారు

ప్రత్తి పంటల గూర్చి తగువిచారణ సలుపుటకును, వాటి అభివృద్ధికై పాటుపడుటకు ఆర్. బ్లైడు గారిని మూడు వత్సరముల కొరకు నియమించుటకై ప్రభుత్వమువారు అజ్ఞాపించిరి.

తపాలశాఖవారి సమావేశము

ఏప్రెల్ ౧౫ వ ఆదివారమునాడు సాయంకాలము ౪—౩౦ గంటలకు థియసాఫికల్ సొసాయిటి హాలునందు ధర్మవీర వామనసాయక్ గారి యాధిపత్యమున తపాల శాఖావారి ౪ వ సమావేశ మాయెను. ముఖ్యమైన తీర్మానము లేకగ్రీవముగ ఆమోదింపబడిన తరువాత కృతజ్ఞతా వందనానంతరము సభ ముగిసెను.

ఆఫ్ఘను యువరాజు

అమీరు అమానుల్లగారి ప్రథమ పుత్రుడగు యువరాజు రహ్మతుల్లాగారు బొంబాయి పట్టణము వచ్చియున్నారు.

పరమత స్వీకారము

హాలెండు వాసియగు డాక్టర్ ఫోర్టుకర్ గారు మక్కాయందు మహమ్మదీయ మతమును స్వీకరించిరి వీరిప్పుడు లాహోరాయందున్నారు.

రెశిడెంటుగారు

గౌరవనీయులగు రెశిడెంటు భార్యముగారు నేటి దినము రాత్రి ౯ గంటలవేళు బండియందు ఊదకమండలమునకు వెడలెదరు.

కాలిన్సుగారు

పారిశ్రామిక శాఖా డైరెక్టరులగు బి. ఏ. కాలిన్సు ఎం. ఏ; ఐ. సి. ఎస్; సి. ఐ. ఇ. గారు ౨౩ వ తేదీన నీలగిరి కేగనున్నారని తెలియుచున్నది.

సైమన్ ప్రవేశము

కమిషన్ అధ్యక్షులగు సర్ జాన్ సైమన్ గారును, ఇతర సభ్యులును ఏప్రెల్ ౧౩ వ తేదీని ఇంగ్లాండు చేరిరి. వారికి గొప్ప స్వాగత మీయబడెను.

బాబా గురుదత్ సింగ్

కామగటమారు అభియోగమునందు ప్రఖ్యాతి వడసిన దేశాభిమానులగు బాబా గురుదత్ సింగుగారు రాజద్రోహపు నేరముక్రింద అరెస్టుచేసి కలకత్తాలో విచారణజేసిరి.

కాలమానము

రబ్బి కోతలు పూర్తిగా నయిపోయినవి. కొన్నిచోట్ల వరికోతలు ప్రారంభమైనవి. వరిపంట మొత్తము ౧౨ అణాల పంటయున్నది. నల్లగొండ, వరంగలు, ఆదిలాబాదులో కొన్నిచోట్ల పశువుల రోగము లున్నవి.

ధాన్యము ధరలు

జిల్లాలో ధాన్యముధర లీప్రకార మున్నవి

గోధుమలు	రూపాయకు	౮ సేర్లు
మోటుబియ్యము	,,	౮¼ ,,
జొన్నలు	,,	౧౦½ ,,

హైదరాబాదు ధరలు

మోటుబియ్యము	రూపాయకు	౫ సేర్లు
పజ్జొన్నలు	,,	౧౧ ,,

అలంపూరు తాలూకా జొన్నలధర రూపాయకు ౭ సేరు చాలా తీవ్రముగా నున్నవి. ఉద్గీరు అహ్మదుపూరు (బీదర్) తాలూకాలలో జొన్నలు రూపాయకు ౨౦ సేర్లు చాల చౌకగా నున్నది.

భాగ్యరెడ్డి వర్మగారు

మద్రాసు శ్రీ జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి వారి యాహ్వానముపై శ్రీ. మా. వెం. భాగ్యరెడ్డి వర్మగారు గుడివాడయందు పర్యటనార్థమై వెడలెదరు.

ఇల్లెంతకుంట

౧

శ్రీరామచంద్రస్వామివారి కల్యాణోత్సవము

(స్వకీయ విలేఖరి)

ఈగ్రామము బలహారుషా రైలులో గల జమ్మికుంట స్టేషనుకు 2 మైళ్లు దూరమున నున్నది. హుజూరాబాదు తాలూకాలో చేరినది. వాడుకప్రకారము ఈ సంవత్సరముగూడ చైత్రశుద్ధ పాడ్యమి బ॥౨ వరకు అత్యంత వైభవముగా శ్రీరామచంద్రస్వామి కల్యాణోత్సవము జరిగినది. ఏర్పాట్లు సక్రమముగా నుండుటకై కొందరు ప్రభుత్వాధికారులు దయ వసియుండిరి. ఈ సంవత్సరము కమలాపుర వాస్తవ్యులగు బ్ర. శ్రీ. రాజారామ రాధాకృష్ణయ్యగారు పాలోరగదులైనను యాత్రికుల సౌకర్యార్థము పూర్వమువలెనే రెండు బ్రాహ్మణసత్రములు నొకయొక వైశ్యసత్రమును ఏర్పాటైయుండెను. దూరదూరములనుండి యాత్రికులు వచ్చిరి. రంగశాయిపేట కాపురస్థులగు బ్ర. శ్రీ. గంగు వెంకటరామనారాయణశాస్త్రిగారు చైత్రశు॥౧నుండి శు॥ వరకు నవరాత్రములును శు॥౧౪ నుండి బ॥౨॥ వరకు సప్తాహమహోత్సవము జరిపిరి. ప్రతిదినము బ్రాహ్మణ బ్రాహ్మణేతరులకు అన్నదానము హరికథ పురాణకాలక్షేపము మున్నగునవి జరుగుచుండెను. కమలాపుర వాస్తవ్యులగు కీ. శే. రామశాస్త్రిగారి పుత్రికయగు శ్రీమతి నరమ్మగారు నవరాత్రి సప్తాహము లను జయప్రదముగా జరిపిరి. అన్నదానము హరికథ మున్నగునవి జరిగెను ఈమె అబలయయ్యును ఇట్టి భారమును పైనవేసికొనుట సంతోషదాయకము

క్యాతూరు

ప్రజలు చచ్చిన చిక్కులేదుగాని మాలుగుజారీ హక్కము చిల్లిగవ్వ తగ్గకూడదు

మన్యజ్వరముచే ౧౫౦ మంది మరణించుట

రోగకారిణమగు చెరువును సర్కారువారు పట్టుదలతో పోషించుట

అలంపూరు తాలూకా పైకి యీ గ్రామము గొప్ప గ్రామము. దీని జనసంఖ్య ౧౫౦౦ ఉండెను. కాని యీ నాలుగైదు మాసములనుండి జనులు మలేరియాతో చచ్చుచున్నారు. ఇప్పటికి సుమారు ౧౫౦ గురకు పైగా చనిపోయినారు. కాని అలంపూరు డాక్టరుగాని సర్కారు అధికారులు గాని కాలుగాని కలముగాని మెదల్పలేదు. ఈ గ్రామము చుట్టును రెండు చెరువులు సర్కారీ మాల్గుజారీ ముత్తమును వృద్ధిచేయుట కొరకును గ్రామములోని జనులను మలేరియాచే ధ్వంసము చేయుటకును ఏర్పడి యున్నవి. గ్రామము జనులు ఈ చెరువులలో నొక దానిని తీసివేయుటకై దరఖాస్తు పెట్టుకొనిరి. కాని జనులు చచ్చిన చచ్చిరికాని సర్కారుకు వచ్చు మాల్గుజారీ ఆదాయము నెట్లు విడవవలెనను? గ్రామము లోపలనే చెరువు కాలువలు ఆడాపడిగా నీరొండలు మూడేరి నప్పుడు కూడ పారుచున్నవి. గ్రామస్థులు ఈ కాలువల సరిగా పారునట్లు కట్టి గ్రామములో రోడ్డును నిర్మించు నటలనయు దానికగు ఖర్చులలో కొంత తాము చందాలు వేసికొని భరించు కొందుమనియు దరఖాస్తులు పెట్టుకొని యుండిరి. ఇంతేను ముందుగుండిన మహమ్మదు ఫారూఖు తహసీల్దారుగారు కూడ ఈ విషయమును పరిశీలించి గ్రామస్థుల సహాయార్థము జిల్లాకు వ్రాసికొని యుండిరి. కాని లోకల్బోర్డును, పల్లెటూరివారి సౌకర్యమునకై విని యొసంగుట కెవరు కోరుదురు?

గ్రామములో ప్రజలింకను చచ్చుచున్నారు. అంతియయిన మన్నిట ౧౦ దినముల క్రిందట సర్కారీ డాక్టరుగారు గ్రామములో ప్రత్యక్షమైరి. కాని నిస్పృహ చెందిన గ్రామస్థులు వారి వలన నేమి లాభము పొందగలరు! ఈ గ్రామస్థులలో కొందరు అలంపూరులో నిండ్లు కట్టుకొనుచున్నారు. ఇక్కడ యుండిన కర్షకులు యూరుకో లేరు. సర్కారువారు దీనికి సరియైన వ్యవస్థచేసి యింతకుంది చావుటను కోరగా మేము విచారించగలము.

గ్రామ సమాచారములు

ఆలంపూరు

(స్వకీయ విలేఖరి)

పల్లెపాటి జాతర

ఈ తాలూకాలో పల్లెపాడు అనున దొక్క జాగీరు గ్రామము. ఈ గ్రామ జాగీర్దారుగారగు శ్రీ యుత చంద్రశేఖర రెడ్డిగారు ఇంగ్లీషు ఉర్దూ భాషా జ్ఞానము బాగుగా కలవారు. వీరు ౪ సంవత్సరముల నుండి తమ జాగీరులో జాతర సాగించుచున్నారు. ఈ సంవత్సరముకూడ 3 దివసముల క్రిందట జాతర జరిగెను. సుమారు ౧౫౦౦ ఎద్దులు విక్రయమునకై వచ్చియుండెను. జాగీర్దారుగారు వచ్చినవారికి కసవుల కొరకు, పశువులకు సౌకర్యముల మేత యిచ్చిరి. పశువులలో బలసిన వాటికి ఇనాము లిచ్చిరి. మరియు బాగా పెంచిన పశువులకు పతకములు, కడియములు లిచ్చిరి. వ్యవసాయ శాఖవారు ౬౦౦ రూపాయిలు ఈ జాతర సహాయార్థ మిచ్చుచున్నారు. జాతర నాటకములు జరిగెను.

మంథెన

(స్వకీయ విలేఖరి)

లాంతరులులేని ఊరిలో లాంతరుపన్ను

రోడ్లు లాంతర్లకై పన్ను (లోకల్ కట్టి) తీసుకొనుచు మున్నను యింతవరకొక లాంతరు కూడ రోడ్లపై దగిలింపబడలేదు. ఈ రోడ్లు పంత మిట్టలతో, రాళ్లతో గూడుకొనిన దగుటచేతను, కిరసనులు లేని యంధత్వమునకు గురియై రాత్రులలో నొప్పులు పడుచు వారికి "పిల్ల నడుమున సాగనగునా" యని యనుకొందురు. అక్కడక్కడ తెగిపోవుచున్నవి. రోడ్లకు కంకర తహసీలు చేసి యుంచక ప్రజలకు కష్టముగా బాగుగా నున్నది. ఇక్కడి ప్రజలందరు మిక్కిలి కష్టముతో గూడుకొన్నది.

శ్రీ ఉస్మానియా తెనుగు గ్రంథాలయము

పై గ్రంథాలయము మిక్కిలి సరిగా జనులచే యాదరింపబడుచున్నటుల తోచదు. సరిగ చందాలు రాలు యగుచుండుటలేదనియు, సానికుల శ్రద్ధ తక్కువున్నదనియు, కార్య నిర్వాహకులు తెలుపు చున్నారు. పుస్తకము లన్నియు సక్రమముగా నుంచు టకు సరియైన బీరువాలు లేవు.

ప్రస్తుత మొక బీరువాను చేయించుట యవసరము. లేనిచో పుస్తకములు చెల్లాచెదరై పోవునను యాముగలరు. స్థానికులును, కార్య నిర్వాహకులును, ఈ విషయమై శ్రద్ధగొందురు గాక!

ఇచ్చటి విద్యార్థులలో, కడియాలవు పంతులు మొదలగువారు, లోకేశ్వరి విశ్వనాథ శర్మ మున్నగువారు ప్రతి దినమును వచ్చి నిలయ పారిశుద్ధ్య మొనర్చుచున్నారు. పుస్తకముల క్రమముగా సరిచేయు నదియును నేడు చాల యుత్సాహముతో పనిజేయు చున్నారు. ఇట్టి బాలుర యుత్సాహ మభినందనీ యము.

పై నిలయమునకు ను. రా. సురవరము ప్రతాప రెడ్డి, బి. ఏ. ఎల్. ఎల్. బి. గారు భారతీయ స్త్రీ ధర్మముల పుస్తకమును, ను. రా. లోకేశగారి లక్ష్మి శర్మగారు ఫ్రెంచి స్వాతంత్ర్య విజయము, గంధవహము, స్త్రీలు, కన్నతి విద్య, పంగ మేశ్వరతారావళి మున్నగు గ్రంథములను, మరియు వారి సీతారామయ్యగారు కొన్ని యుపన్యాస గ్రంథములను దయతో నొసంగి యున్నారు. వారికి గ్రంథాలయ కార్య నిర్వాహకులు కృతజ్ఞతను తెలుపుచున్నారు.

పురపారిశుధ్యము

ఈ యూరిలో రోడ్లు వేయించి (కొన్ని కొన్ని స్థలములందు మాత్రమే) సుమారు పదిసంవత్సరములైనవి. కాని యింతవరకును వానికి మరమ్మతను మాట తెలియదు. అంతేకాక రోడ్లు వేయించని స్థలములందే నడచుట కెక్కువ వీలుగ నుండును. కాని యీ "రోడ్ల" పైన నడచుట మాత్రము చాల దుష్కరము. ఎండకాలము కనుక దుమ్ము రేగుచున్నది. బాజారులలో నడచిన నప్పుడు చెవులు, ముక్కు దుమ్ముచే నిండిపోవును.

రాకపోకలు

ఇచ్చటి టప్పాఖానా మొహతమిం గారు నిన్న జారాపై విచ్చేసి యున్నారు. వారిక రెండు దినములుందురని తెలియుచున్నది.

సూర్యాపేట

బావుల మరమ్మత్తుకు 1500 విరాళములు కాని ఖర్చుపెట్టినది 400 మాత్రమే.

లోకల్బండు స్థితి పురపారిశుద్ధ్యము చాలహీనముగా నున్నది. యీమధ్య అవ్వాలు తాలూక్దారుగ వచ్చినప్పుడు లోకలు గ్రామములోని రెండు ముఖ్యబావుల స్థితి బాగులేదని చూపించగా చూచి పిమ్మట దాని బాగుపరచుటకై రు ౧౫౦౦ లు అంగీకరించిరి. పై రెండుబావులు పెద్దబావులు. హిందువులు రెండవ జనుల వినియోగము, రెండేసిగజముల లోతు త్రవ్వి రాయి నున్నముతో గట్టి తిరిగరొత్తు గోడగట్టి గిలకలు వేయుటకై రు ౧౫౦౦ లు సెలవుపెట్టియుండును, కాని బావులకు చెప్పిన మరమ్మతు చూచినచో యెంత తెలివిహీనులైనను ఆశ్చర్యపడక మానరు. ప్రస్తుతము ఒకబావి మరమ్మతు అయినది. దానికి రెండువందలకంటె యధికము పెట్టినటుల కనబడదు. రెండవ దాని స్థితినిబట్టి చూడ దానికింతకంటె తక్కువ వ్యయమే యగును. యెందుకనగ మొదటి బావియొక్క మురికి వెడలుటకై నాలుగు దూరముకొలువ కట్టవలసి యుండెను కాని రెండవదానికి యవసరమే కలదు. యీ రెండుబావులకు రు ౬౦౦ లు సెలవుచేసి గ్రామములోని చాలభాగమున కాధారభూతమైన "కోట్లబావి" యను దిగుడుబావికై మిగత రు ౧౦౦౦ లు సెలవుపరచిన బాగుండెడిది. మొదటి రెండు బావుల మరమ్మతైనను తహశీలుదారు గారు మిత్రులాకరు సాంతముగనో లేక గుత్తకు తీసుకొనియో చేసినంత సావధానముతో పని చేయించుచున్నారు.

ఆంధ్రసభలు

యిచ్చట తిరుమలలో జరుగనున్న సభలయొక్క ఆహ్వానసంఘము ఏర్పడి కార్యక్రమ మారంభింపు చున్నది.

భజనమందిరము

యిచట వేదాంత భజనసమాజమువారు దరిశంలకొక భజనమును జేసి యుండిరి. తమ భజనమండలిని ఏర్పాటుచేసిరి. ఆరోజు మండలివారు శ్రీరామనవమినాడు శ్రీరామ కల్యాణోత్సవము మహావైభవముగ జరిపిరి.

ప్రయత్నావసరములు పూర్తిజేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగింతురు. అమెరికాలోని కింగ్సు బలవంతులు, బొంబాయిలోనివారు, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును. ఇతర శాఖ వారును ఆస్ట్రేలియా వారును ఇతర ప్రపంచ భాగముల వారును బండ్లను వాడవలెనని చెప్పిన సంగతి.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును ఉండుటచేతనే ప్రయోజనకారి యగు మీరాకే తేటపడును. అందుచేత ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముతోకూడినవియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును తెలుసు కొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.


బొంబాయి సైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౧౧౨, ౧౧౩, జేమ్సుస్ట్రీటు,

సికింద్రాబాదు (దక్కన్.)

టెలి, గ్రాం:—మోటర్ ప్రెస్సు.

టెలిఫోను నం. ౨౧౦.



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS MOTOR CARS

కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దరు తెనుగు కంపొజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు
గోలకొండ పత్రికాలయము
తూప్‌బజారు
హైదరాబాదు

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక
తూప్‌బజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము „ , ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn